క్లుప్తంగా

వైభవంగా గోపూజ

సీఎస్‌పురం (పామూరు): ప్రఖ్యాత పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో ఆదివారం గోపూజ, మహానివేదన కార్యక్రమాలు అర్చకులు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోమందిరంలో గోవుకు శాస్త్రోక్తంగా పూజలు చేశారు. అనంతరం పొంగలిని స్వామికి నైవేద్యంగా సమర్పించారు. కనిగిరి ఏఎంసీ మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ ఆలయంలో నిర్వహించిన పూజల్లో పాల్గొన్నారు. భక్తులకు దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు, అన్నప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొమ్మినేని చిన ఆదినారాయణ, ఈఓ జి.రమణారెడ్డి, కొమ్మినేని వెంకట్రావు, భక్తులు పాల్గొన్నారు.

నేడు భైరవకోనలో అన్నదానం

సీఎస్‌పురం (పామూరు): కార్తీకపౌర్ణమి, సోమవారం సందర్భంగా మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం భైరవకోనలో సోమవారం ఉదయం 10.30 గంటలకు రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించనున్నట్లు రెడ్ల సంక్షేమ సంఘ నాయకులు తెలిపారు. అన్నదానంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సంఘ నాయకులు కోరారు.

ఘనంగా శతచండీ దశ మహావిద్య హోమాలు


శతచండీ దశ మహావిద్య హోమం నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు

పామూరు: స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో నిర్వహించనున్న మహా కుంభాభిషేక మహోత్సవాలు రెండవరోజు ఆదివారం రుత్వికుల వేదమంత్రాల నడుమ ఘనంగా నిర్వహించారు. అర్చకులు రాయప్రోలు తుల సీనాథ్, కృష్ణసుమంత్‌శర్మల ఆధ్వర్యంలో శత చండీ దశ మహావిద్య హోమం నిర్వహించారు. అమ్మవారి మూలవిగ్రహమూర్తికి కుంకుమపూజ, నవహారతులు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. దేవస్థాన కమిటీ చైర్మన్ యేల్చూరి బాలకొండలరావు, గౌరవాధ్యక్షుడు విశ్వనాథుని మణికంఠ సత్యనారాయణ, శేగు క్రిష్ణయ్య, దరిశి మస్తాన్‌రావు, దరిశి రాము, భక్తులు, ఆర్యవైశ్య మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజలు

కనిగిరి రూరల్: కార్తీక మాసం సందర్భంగా పట్టణంతో పాటు, మండలంలోని వివిధ ఆలయాల్లో కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజలు జరిగాయి. స్థానిక సాయిబాబా దేవస్థానంలోని భవాని శంకర స్వామికి కార్తీక పౌర్ణమి విశిష్ట పూజలు జరిగాయి. పార్వతి పరమేశ్వరులకు భక్తులు పూజలు చేశారు. జ్యోతిర్లింగార్చన, జ్వాలా తోరణాలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. ప్రత్యేక పూజల్లో సీఐ శివరామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు దేవకి సుబ్రహ్మణ్యం, పెన్నా వెంకటేశ్వర్లు, వాగిచర్ల వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

నేడు శివాలయంలో ఏకాదశ రుద్రాభిషేకం

వలేటివారిపాలెం: స్థానిక భ్రమరాంబిక మల్లికార్జున దేవాలయంలో సోమవారం కార్తీక మాస పౌర్ణమి సందర్భంగా ఏకాదశ రుద్రాభిషేకం, విశేష అలంకరణ నిర్వహించనున్నట్లు ఆలయ కార్యానిర్వాహణాధికారి వంశీ తెలిపారు. అలయ ప్రధాన అర్చకుడు శర్మ మాట్లాడుతూ సోమవారం ఉదయం 3 గంటల నుంచి ఆలయంలో దంపతులకు అభిషేకం పూజలు నిర్వహిస్తామన్నారు.

నేడు కోటి దీపోత్సవం

కందుకూరు: కార్తీక పౌర్ణమిని పురష్కరించుకుని సోమవారం పట్టణంలోని స్కంధపురి దేవస్థానంలో కోటి దీపోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ బైరాగిచౌదరి తెలిపారు. సాయంత్రం 6 గంటల నుంచి ఆలయ ప్రాంగణంలో కార్యక్రమం జరుగుతుందని, భక్తులు పెద్ద సంఖ్యలో దీపోత్సవంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నేటి నుంచి ఆడుదాం ఆంధ్ర రిజిస్ట్రేషన్లు

కందుకూరు: నేటి నుంచి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించి రిజిస్ట్రేషన్లు ప్రారంభమవుతాయని మున్సిపల్ కమిషనర్ మనోహర్ ఆదివారం తెలిపారు. క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ, ఖోఖో వంటి ఐదు అంశాల్లో డిసెంబర్ 15వ తేదీ నుంచి పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ వలంటీర్ల ద్వారా సంబంధిత సచివాలయంలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. స్త్రీ, పురుషులు ఎవరైనా పోటీల్లో పాల్గొనేందుకు తమ పేర్లు నమోదు చేసుకోవచ్చని వివరించారు.

లింగసముద్రం: ఆడుదాం ఆంధ్రకు సంబంధించి ఆటల పోటీల్లో పాల్గొనేందుకు సోమవారం నుంచి గ్రామ సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ ప్రారంభిస్తున్నట్లు ఎంపీడీఓ శేషుబాబు ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 15 నుంచి ఐదు క్రీడాంశాల్లో ఆటల పోటీలు జరుగుతాయన్నారు. క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, ఖోఖో, కబడ్డీ క్రీడాంశాల్లో పోటీలు జరుగుతాయని చెప్పారు. ఆసక్తి ఉన్న వారు సచివలయాల్లో పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

అంబేడ్కర్ ఆశయాలకనుగుణంగా పాలన


అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్


పామూరులో అంబేడ్కర్‌కు నివాళులు

కనిగిరి రూరల్: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్‌బీఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, కబీర్, మౌలాన అబుల్ కలాం అజాద్ లాంటి మహానీయుల ఆశయాలకనుగుణంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. భారత రాజ్యాంగ 74వ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చైర్మన్ గఫార్ చాంబర్‌లో న్యాయవాది, పార్టీ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ సాల్మన్, వైస్ చైర్మన్ ఆర్ మాణిక్యరావుల అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రశాంతంగా సగర్వంగా జీవిస్తున్నారంటే అది రాజ్యాంగం మనకు కల్పించిన గొప్ప వరమన్నారు. మహానీయుల ఆశయాలకనుగుణంగా వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజా రంజక పాలన అందిస్తున్నారన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు అందచేస్తున్నట్లు చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ వర్గాలకు రాజ్యాధికారంలో అగ్రస్థానం కల్పించిన వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి దేశంలో ఆదర్శ ముఖ్యమంత్రి అని కొనియాడారు. వైఎస్సార్ సీపీ చేపట్టిన ప్రజా సాధికార బస్సు యాత్రకు విశేష స్పందన వచ్చిందన్నారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, పార్టీ పట్టణ అధ్యక్షుడు రంగనాయకులరెడ్డి, సొసైటీ చైర్మన్ సంగు సుబ్బారెడ్డి, పార్టీ వైద్య విభాగం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పెరుగు మురళీ కృష్ణా, జెడ్పీటీసీ మేకల శ్రీను, కౌన్సిలర్లు శ్రీరాం సతీష్, జి.అబ్రహం లింకన్, దేవరాజ్, దేవకి రాజీవ్, దాసరి మురళీ, రామనబోయిన శ్రీను, పులి శ్రీనివాసులరెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణరెడ్డి, సీహెచ్ కిషోర్, కంటు గురవయ్య, నారాయణ, పి.అరుణోధర్, నాగూర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పామూరు: రాజ్యాంగం కల్పించిన హక్కులు సక్రమంగా అమలయ్యేలా చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఉపాధ్యాయ, వైఎస్సార్ సీపీ, ప్రజాసంఘాల నాయకులు కొండలరావు, షేక్ నాయబ్‌రసూల్, జొన్నలగడ్డ గోవిందయ్య అన్నారు. స్థానిక జూనియర్ కళాశాల వద్ద ఆదివారం ×సంవిధాన్‌ దినోత్సవం నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి దిశా నిర్దేశం చేసే రాజ్యాంగ ముసాయిదాను డాక్టర్ అంబేడ్కర్ పార్లమెంట్‌కు సమర్పించిన రోజు నవంబర్ 26వ తేదీ అన్నారు.

సీఎస్‌పురం (పామూరు): రాజ్యాంగం పౌరులకు కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకునే క్రమంలో వారు ఇతరుల హక్కులకు భంగం కలగకుండా వ్యవహరించాలని తహసీల్దార్ షేక్.నాగూర్ మీరా పేర్కొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో ఆదివారం ×సంవిధాన్‌ దినోత్సవం నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పరందాములు, వీఆర్‌ఓ కె.మాల్యాద్రి, శివ, నాగూర్ పలువురు పాల్గొన్నారు.

సామాజిక సాధికార

బస్సుయాత్రలకు అపూర్వ స్పందన

● మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు


మాట్లాడుతున్న కదిరి బాబూరావు

సీఎస్‌పురం (పామూరు): వైఎస్సార్ సీపీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్రలకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోందని కనిగిరి మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ నాయకుడు కదిరి బాబూరావు అన్నారు. మండలంలోని శీలంవారిపల్లెలో ఆదివారం ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కదిరి మాట్లాడుతూ ఇప్పటివరకు అణగారిన వర్గాల బాధలే విన్నవారు లేరని, వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అయిన తరువాతే బడుగు, బలహీన వర్గాలకు గుర్తింపు లభించిందని, సామాజిక న్యాయం కల సాకారమైందన్నారు. సాధికార యాత్రలకు ప్రజల నుంచి వస్తున్న అపూర్వ స్పందనపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోందన్నారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన మేలును వివరించేందుకు ఈ యాత్ర ఎంతో ఉపయోగపడుతుందన్నారు. సామాజిక సాధికారత అంటే కుల, మతాలకు అతీతంగా పేదల ఇంటికి కార్పొరేట్ వైద్యం అందించడమని, రేషన్ ఇంటివద్దకే అందించడమని, ప్రభుత్వ అన్ని పథకాలు ఇంటివద్దకే రావడమే సామాజిక సాధికారత అన్నారు. పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా అన్ని వర్గాల్లోని పేదలకు అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు మంజూరు చేస్తున్న ఘనత కూడా సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రాష్ట్రంలో పేదవాని బాగోగులు, పేదల సంతోషమే ధ్యేయంగా దైవపాలన సాగిస్తున్న వ్యక్తి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని, మరోమారు ఆయన్ను సీఎం చేసుకోవాల్సిన అవసరముందన్నారు.

ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పాలన


సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

● ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్

హనుమంతునిపాడు: ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. మండల కేంద్రంలో పార్టీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వంనిర్వహించారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకొని పథకాల లబ్ధి బుక్‌లెట్లు అందజేశారు. పేదల అభ్యున్నతిని లక్ష్యంగా చేసుకొని పాలన సాగిస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మనమంతా మద్దతు తెలపాలన్నారు. సచివాలయ వ్యవస్థ దేశంలోనే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ప్రజల ఇంటి ముందుకే వైద్య సేవలు తెచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. నాడు-నేడుతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయయన్నారు. కులం, మతం, వర్గం, పార్టీ చూడకుండా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్నామన్నారు. వలంటీర్ వ్యవస్థతో సంక్షేమ పథకాలన్నీ ఇంటి వద్దకే వస్తున్నాయని తెలిపారు. రానున్న ఎన్నికల్లో తిరిగి మనమంత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే సీఎంగా చేసుకోవాలన్నారు. జగనన్న సీఎం అయితేనే మన ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అన్ని కొనసాగుతాయన్నారు. ఎంపీపీ గాయం సావిత్రి, మండల పార్టీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, హనుమంతునిపాడు సర్పంచ్ కత్తి రాజారావు, వైఎస్ ఎంపీపీ రుద్రపాటి శోభ, యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్ణారెడ్డి, మండల రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, మాజీ కో ఆప్షన్ సభ్యుడు షేక్ మౌలాలీ, మహిళా సంఘ అధ్యక్షురాలు కస్తాల బేబి, మాజీ సర్పంచ్ యక్కటి వరలక్ష్మి, సచివాలయ గృహ సారథుల కన్వీనర్ మద్ది తిరుపతయ్య, నాయకులు కస్తాల బాలాజీ, ఉప సర్పంచ్ ఏరువ వెంకటరెడ్డి, ఎంపీటీసీ తానిగుండాల తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాలభైరవ ఆలయంలో ప్రత్యేక పూజలు


ప్రత్యేక అలంకరణలో ప్రసన్న కాల భైరవ స్వామి


స్వామి వారి ఊరేగింపులో తమిళనాడు మాజీ చీఫ్ సెక్రటరీ రామోహనరావు


పాకల రామలింగేశ్వరస్వామి ఆలయంలో..

జరుగుమల్లి: కార్తీక పౌర్ణమి, అమవాస్య సందర్భంగా మండలంలోని కె.బిట్రగుంటలో ప్రసన్న కాల భైరవ స్వామి దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పంచామృత అభిషేకాల అనంతరం స్వామివారిని ఆలయ అర్చకుడు శ్రీనివాసులు ప్రత్యేకంగా అలంకరించారు. ఆలమ ప్రాంగణంలో హోమాలు నిర్వహించారు. కాల భైరవ జ్యోతిని భక్తులు దర్శించుకున్నారు. స్వామి వారి ఉత్సవంలో ఆలయ ధర్మకర్తలు, తమిళనాడు మాజీ చీఫ్ సెక్రటరీ పాపిశెట్టి రామ్మోహనరావు, ఆయన సోదరుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులకు అన్నదానం చేశారు.

టంగుటూరు: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన జమ్ములపాలెం పంచముఖేశ్వర స్వామి 1116 శివ లింగాల ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి పంచామృత, గంధ, చందనాభిషేకాలు, గోత్రనామార్చన విశేష పూజలు నిర్వహించారు. పసుకుదురు గ్రామంలో పురాతన శివాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు

సింగరాయకొండ: కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఆదివారం ఆలయాల్లో శివునికి ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. మండలంలోని పాకల రామలింగేశ్వరస్వామి ఆలయం, శానంపూడి, సోమరాజుపల్లి, కలికవాయ, పాతసింగరాయకొండలోని అయ్యప్పస్వామి దేవస్థానంలో శివునికి అభిషేక పూజలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు. మహిళలు కార్తీకదీపాలు వెలిగించి భక్తిని చాటుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

ఆలయాల్లో కార్తీక దీపోత్సవం

కందుకూరు: కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని పట్టణంలోని పలు ఆలయాల్లో కార్తీక దీపోత్సవం కార్యక్రమం వైభవంగా సాగింది. స్కంధపురి సోమేశ్వరాలయంలో ఆదివారం రాత్రి భక్తులు పెద్ద ఎత్తున కార్తీక దీపాలను వెలిగించారు. దేవాలయ ప్రాంగణంలో వెలిగించిన దీపాలతో ఆలయం ప్రాంగణమంతా దీపాల వెలుగులో కొత్త శోభను సంతరించుకుంది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయంలో పూజలు చేయడంతో పాటు, భక్తిశ్రద్ధలతో కార్తీక దీపారాధన చేశారు. అదే సందర్భంలో అయ్యప్పస్వామి మాలధారులు భారీగా పాల్గొని భజనలు చేశారు.

ఉలవపాడు: మండల పరిధిలోని మన్నేటికోట అమరలింగేశ్వరస్వామి దేవస్థానం, ఉలవపాడులోని నీలకంఠేశ్వరస్వామి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.


ఉలవపాడులో దీపాలు వెలిగిస్తున్న మహిళలు


జమ్ములపాలెం 1116 శివలింగాలను పూజిస్తున్న భక్తులు


సోమేశ్వరాలయంలో కార్తీక దీపారాధన చేస్తున్న మహిళలు


ఉలవపాడు శివాలయంలో ప్రత్యేక పూజలు

మహిళలు, మాలధారులు అభిషేకాలు నిర్వహించి పూజలు చేశారు. మహిళలు ఆలయంలో దీపాలు వెలిగించి తమ మొక్కు తీరాలని కోరుతున్నారు. తీరంలోని అలగాయిపాలెం, రామాయపట్నంలో భక్తులు సముద్ర స్నానాలు ఆచరించారు.

టాలెంట్ టెస్ట్‌లు మేధాశక్తిని పెంపొందిస్తాయి


విద్యార్థులకు బహుమతులు అందచేస్తున్న రామిరెడ్డి, సుబ్బారెడ్డి

కనిగిరి రూరల్: టాలెంట్ టెస్ట్‌లు విద్యార్థుల మేధాశక్తిని, ఏకాగ్రతను పెంపొందిస్తాయని ఎంఈఓల సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవిరెడ్డి రామిరెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు ఎన్‌ఎంఎంఎస్ మోడల్ టాలెంట్ టెస్ట్‌లు ఆదివారం డి.రామిరెడ్డి, గోపవరపు సుబ్బారెడ్డి, సంజీవిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓలు యువీ నారాయణరెడ్డి, జి. సంజీవి, రాజాల కొండారెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులకు టాలెంట్ టెస్ట్‌ల పరీక్షలతో విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ పరీక్షల్లో సుమారు 350 మంది విద్యార్థులు పాల్గొన్నారు. నియోజకవర్గ స్థాయిలో జరిగిన టాలెంట్ టెస్ట్‌లలో మొదటి బహుమతి జి.సుప్రజ, (జెడ్పీహెచ్‌ఎస్ శీలం వారిపల్లి), ద్వితీయ బహుమతి రామ్‌చరణ్ తేజ(లింగారెడ్డిపల్లి స్కూల్), తృతీయ బహుమతి శ్రీ లక్ష్మీ (ఏరువారిపల్లి స్కూల్), నాల్గవ బహుమతి వీ రిషితా శ్రీ(కనిగిరి జడ్పీ బాలికోన్నత పాఠశాల), ఐదవ బహుమతి బీవీహెచ్‌వీ రెడ్డి(ఏరువారిపల్లి స్కూల్) సాధించారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం



కొండపిలో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు


టంగుటూరులో..

కొండపి(సింగరాయకొండ): కొండపిలోని శాఖా గ్రంథాలయంలో ఆదివారం భారత రాజ్యాంగ అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రంథపాలకుడు బి.కోటేశ్వరరావు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ విశిష్టత, ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శ్రీనివాసులరెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయుడు సుబ్బారావు, లక్ష్మీనారాయణ, బద్వేలు కోటేశ్వరరావు, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ సుబ్బారావు, మాజీ సర్పంచ్ యోగయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

టంగుటూరు: స్థానిక గ్రంథాలయంలో రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అంబేడ్కర్ చిత్రపటానికి గ్రంథాలయ నిర్వాహకుడు గుమ్మడి వర్ధనరాజు పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగం ఆవశ్యకత, ప్రాథమిక హక్కులు, ప్రజాస్వామ్యం కోసం అంబేడ్కర్ చేసిన కృషిని విద్యార్థులకు వివరించారు.

రాజ్యాంగ స్ఫూర్తిని పరిరక్షించాలి


అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి

కందుకూరు: భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ ఏ స్ఫూర్తితో రాజ్యాంగాన్ని రచించారో ఆ స్ఫూర్తిని పరిరక్షించాల్సిన అవశ్యకత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక కార్యాలయంలో ఆదివారం అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ రాజ్యాంగంలో అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పిస్తూ, పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల ఉన్నతికి అవకాశాలు కల్పించారన్నారు. ఆ మహనీయుడు రచించిన రాజ్యాంగం పవిత్రను కాపాడేందుకు, సమ సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. జనార్దనస్వామి దేవాలయ ట్రస్టుబోర్డు చైర్మన్ రావులకొల్లు బ్రహ్మానందం, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగవరపు వెంకట్రావ్, సర్పంచ్‌లు కుమ్మర బ్రహ్మయ్య, అవుల మాధవరావు, నాయకులు రేణమాల అయ్యన్న పాల్గొన్నారు.

ఉలవపాడు: ఉలవపాడులో పలు సంఘాల ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేడ్కర్ అసోసియేషన్, బహుజన టీచర్స్ అసోసియేషన్, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి.

గుడ్లూరు: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద రాజ్యాంగ దినోత్సవ వేడులకను ఆదివారం ఘనంగా నిర్వహించారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ చిత్రపటానికి జెడ్పీటీసీ కొరిశపాటి బాపిరెడ్డి, సర్పంచ్ శంకర్, ఈఓపీఆర్డీ వెంకటేశ్వరరావులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కందుకూరు: అంబేడ్కర్ రాజ్యాంగం అజేయమని, రాజ్యాంగ హక్కుల అమలుకు పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రం అన్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దళిత ఉద్యోగ నాయకులు పాలేటి కోటేశ్వరరావు, బిర్లా చెన్నయ్య, ధార అంజయ్య, మాను రవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు రూరల్: మండలంలోని ఓగూరు వద్ద ఉన్న డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉద్యాన కళాశాలలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. సంవీదాన్ దీవాస్ ప్రతిజ్ఞ చేయించారు. కళాశాల అసోసియేట్ డీన్ ఎస్ఎస్.విజయపద్మ పాల్గొన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో భారత రాజ్యాంగ దినోత్సవం గ్రంథపాలకురాలు పి.నాగరజిని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆదివారం చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహించారు.

ఆలయానికి పోటెత్తిన భక్తులు

జరుగుమల్లి: మండల పరిధిలోని కామేపల్లిలో పోలేరమ్మ ఆలయానికి ఆదివారం భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో పొంగళ్లు పెట్టి మెక్కులు చెల్లించారు. అమ్మవారి మూలవిరాట్‌ను అర్చకుడు శ్రీనివాస శర్మ ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఈఓ రావెళ్ల శివ శంకర్, దేవాలయ చైర్మన్ సూరంపల్లి కొండయ్య, ధర్మకర్తల మండలి సభ్యులు పర్యవేక్షించారు.

రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

లింగసముద్రం: మండలంలోని అన్నెబోయినపల్లె వద్ద ఉన్న మన్నేరు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు ఎస్సై ఎం.బాజీబాబు చెప్పారు. ఆదివారం తెల్లవారుజామున ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం తెలియడంతో సిబ్బందితో వెళ్లి దాడి చేసి ఇసుక లోడుతో వెళుతున్న ట్రాక్టర్లను చీమలపెంట వద్ద పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి డ్రైవర్లపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

ఘనంగా మాగుంట సుబ్బరామిరెడ్డి జయంతి


మాగుంట సుబ్బరామిరెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

సింగరాయకొండ: మండల కేంద్రంలో ఆదివారం మాగుంట సుబ్బరామిరెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ సెంటర్లో మాగుంట సుబ్బరామిరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాగుంట సేవలను పలువురు కొనియాడారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ సామంతుల రవి కుమార్‌రెడ్డి, షేక్ నాసిర్, షేక్ పటేల్, షేక్ సలీంభాషా, చిడిపూడి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాకల బీచ్‌లో పటిష్ట బందోబస్తు

సింగరాయకొండ: కార్తీక సోమవారం పర్వదినాన్ని పురస్కరించుకుని పాకల బీచ్‌లో సముద్ర స్నానానికి వేలాది మంది భక్తులు హాజరుకానున్న నేపథ్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీఐ దాచేపల్లి రంగనాథ్ తెలిపారు. సముద్ర స్నానానికి మండల ప్రజలతోపాటు కనిగిరి, కందుకూరు, కొండపి తదితర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉందని సీఐ పేర్కొన్నారు. తీరంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సుమారు 50 మందితో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సముద్ర స్నానానికి వచ్చే భక్తులు పోలీసుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. పాకల బీచ్‌లో బందోబస్తు ఏర్పాట్లను ఎస్సై టి.శ్రీరామ్ పర్యవేక్షించారు.